ప్రజాశక్తి

Vol. 2, no. 88

(Apr. 3, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 88

(Apr. 3, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

వైస్రాయితో గాంధీజీ

మూడవమారు కలిసి మాట్లాడారు

న్యూఢిల్లీ, ఏప్రియల్ 2

నేడు మధ్యాహ్నం మహాత్మాగాంధీ మూడవమారు వైస్రాయితో కలుసుకొని మాట్లాడారు.

ప్రస్తుతం ఢిల్లీలోవున్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు సాయంకాలం గాంధీజీని కలుసుకొని వైస్రాయితో జరిగిన చర్చలపై అభిప్రాయం తెలుసుకుంటారు.

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 3—4—47 గురువారం [సంచిక 88

ఇండియా - ఇండొనీషియా రాజకీయ సంబంధాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఇండియా, ఇండొనీషియాలమధ్య రాజకీయసంబంధాలను నెలకొల్పడం గురించి షారీర్, నెహ్రూల మధ్య సంప్రతింపులు ప్రారంభిస్తారని తెలుస్తొంది.

ఇండొనీషియా రిపబ్లిక్కును గుర్తిస్తున్నాము అని బ్రిటిష్ ప్రధాని మొన్న కామన్సులో ప్రకటించారు.

సామ్రాజ్యవాద నిర్మూలనకు పోరాడాలి

చట్టాలతో సమస్యలుపోవు

అఖిలాశియా మహాసభ నివేదికలు

ఏకప్రపంచమే మన లక్ష్యం

సభలో గాంధీజీ ఉపన్యాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

నేటి అఖిలాశియా మహాసభకు గాంధీజీ, ఇండొనీషియా ప్రధాని డాక్టర్ షారీర్ వచ్చారు. ప్రతినిధులు జయధ్వానాలతో వీరికి స్వాగతమిచ్చారు.

స్వతంత్రోద్యమాలకు, కార్మిక సమస్యలకుసంబంధించిననివేదికలను సభలో చర్చించి ఆమోదించారు. సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించాలని. కార్మికులకు పాలనలో భాగమివ్వడం ద్వారా కార్మికసమస్యలుపరిష్కరించాలని ఆ నివేదికలు స్పష్టపరచాయి.

గాంధీజీ ప్రతినిధుల కోరికపై కొన్ని నిముషాలు మాత్రమే మాట్లాడుతూ 'ఏక ప్రపంచం' ఆదర్శంగా పని చేయవలసిందని సభవారిని ఉద్బోధించారు.

డాక్టర్ షారీర్ రేపటి సభలో ఉపన్యసిస్తారు.

గాంధీజీ ప్రసంగం

గాంధీజీ ఇలా ఉపన్యసించారు:

"ఏక ప్రపంచమే మనలక్ష్యం. అందుకై మీరు పని చేయాలని కోరుతున్నాను. నాజీవితంలో నే ఈ లక్ష్యం సాధించాలని చూస్తూ ఉన్నాను. మీ రందరూ ఒకే సంకల్పంతో దీక్షతో వెళ్ళి పనిచేశారంటే ఈ లక్ష్యం సిద్ధించగలదు.

"ఈ మహాసభ ఆశియావాసులమైన మన అందరికీ ప్రముఖ సంఘటనగా భావిస్తున్నాను. ఇలాంటిసభ భారత దేశంలో జరిగేందుకిదే మొట్ట మొదటి పర్యాయం. మీరు తిరిగి వెళ్ళి సత్యనిర్మాణానికై పాటుపడగలరని ఆశిస్తున్నాను.

దురాక్రమణ దృష్టిలేదు

"ఆశియాప్రభుత్వ ప్రజాప్రతినిధులిక్కడ సమావేశంకావడం అమెరికా యూరోపు ఖండాలపై యుద్ధాన్ని ప్రకటించడానికాదు. భారతదేశం ఎక్కువభాగం అహింసా పద్ధతులతో సాధించిన స్వతంత్రాన్ని ఇతర దేశాల స్వతంత్రాన్ని నాశనం చేసేందుకు ఉపయోగిస్తే నేను విచారపడతాను. యూరపియన్ రాజ్యాలు ఆశియా వివిధ భాగాల్లో నివసిస్తున్న వివిధ జాతులను అన్యాయంగా పీడించారు. అయినప్పటికీ వారిపై మనం యుద్ధానికి వెళ్ళం.

"ఈ మహాసభ ఏదో ఒకసారో, రెండేళ్ళ కొకసారో భారతదేశంలోనే జరగాలని సూచిస్తున్నాను. నా భారతదేశ పక్షపాతాన్ని మీరు క్షమించాలి."

ప్రతినిధులు గాంధీజీ ఇంకా ఉపన్యసించాలని బలవంతం చెయ్యగా రేపటి సభలో మాట్లాడతానన్నారు,

ఆశియా సమితి స్థాపనవిషయమై చైనా ప్రతినిధి ప్రశ్నించగా గాంధీజీ ఇలాఅన్నారు: "నన్ను తొలినుండి సభకు రమ్మని నెహ్రూ కోరాడు కాని రాలేకపోయాను. యిప్పుడు వైస్రాయి రమ్మంటే వచ్చాను. వారిద్దరికి నేనిప్పుడు బందీగా ఉన్నాను. మీకు లాంఛనంగా నేనేమీ చెప్పలేనేమో.

"భారతదేశంలో విభేదాలున్నవి. వీని నెలా పరిష్కరించుకోవాలో తెలియడంలేదు. మేము యజమానులను మార్చుకోవాలని కాక, మా దేశానికి మేమే యజమానులు కావాలని కోరుతున్నాము. అదెలాగో వారు తెలియడంలేదు. నెహ్రూకు, గఫార్‌ఖాన్‌కు కూడ తెలీదనుకుంటాను. మాకు తెలిసిందల్లా మా ప్రయత్నం మేము చేయాలని. ఫలితం దైవాధీనమని. మనుష్యులను నడిపేది సత్యమే. ఆ సత్యసాధనకు మీరు పనిచేయాలి."

షారీరుకు స్వాగతం

ఇండొనీషియా ప్రధాని డాక్టర్ షారీర్ తానిదే మొదటిసారి అంతర్జాతీయ సభల్లో ప్రవేశించడమని, సాధ్యమైనంత మందితో మైత్రిని ఏర్పరుచుకోవడం తన ఉద్దేశమని అన్నాడు. ఆయనకు స్వాగతమిస్తూ నెహ్రూ ఇలాఅన్నాడు: "షారీర్ మనందరికీ ఆశ్చర్యం కలిగించాడు, తొందరపడరని, తర్వాత రాడని అనుకుంటుండగా నిన్న అర్ధరాత్రికి ఆయన విమానంలో దిగాడు. ఆయన ఈ సభకు రావడం చాల ముఖ్యవిషయం. మూడేళ్ళగా ఆశియాలో, ఇండొనీషియా ప్రధానపాత్ర నిర్వహించింది."

స్వతంత్రోద్యమాల నివేదిక

తర్వాత మహాసభలో జాతీయ స్వతంత్రోద్యమాలపై సంఘం తయారుచేసిన నివేదిక చర్చకు వచ్చింది. రాజకీయ సమస్యలకు సంబంధించిన నివేదిక ఇదొక్కటే, ఆ నివేదికలో ఈ అంశాలున్నవి.

"ప్రపంచంలోని వివిధభాగాలలోని విప్లవ సంఘటనలతో ఉజ్వలితమైఆశియాలోస్వతంత్రోద్యమము వివిధదేశాల్లో ఆరంభమైనది. రెండో యుద్ధం ప్రారంభంలో ఆశియా స్వతంత్ర పోరాటాలు ప్రాముఖ్యత కు వచ్చాయి. విదేశపాలనను నిర్మూలించేందుకు విస్తృతమైన తీవ్రపోరాటం సాగింది.

"అనేక కారణాలవల్ల పడమటి సామ్రాజ్య దేశాలు - ముఖ్యంగా బ్రిటన్, ఆశియా దేశాలపై పెత్తనం కొనసాగించలేక పోతున్నది. అందువల్ల శాంతంగా అధికారం అప్పగించే స్థితికి రావచ్చు.

సామ్రాజ్యవాద నిర్మూలనకు పనిచెయ్యాలి

"ఆశియా దేశాలన్నీ సామ్రాజ్యవాదం ఆశియాలో ఎక్కడా నిలవకూడదని దీక్ష బూనాలి. తమపైనున్న సామ్రాజ్యవాదుల పెత్తనం త్వరలో నిర్మూలనమయ్యేందుకు తీవ్ర చర్యలను జరపాలి.

"పశ్చిమ రాజ్యాలు ఆర్థిక పెత్తనాన్ని ఇంకా కొనసాగించాలని చూస్తారు. ఈ సంగతిని జ్ఞాపకముంచుకోవాలని కొందరు ప్రతినిధులు సూచించారు. ఆర్థికస్వతంత్రం లేనిది రాజకీయ స్వాతంత్ర్యానికి విలలేదు. అంతేకాక సిలోన్, మలయాలలో బాగా పాదుకొని భారత సముద్రంపై ఆధిపత్యం కొనసాగించుకోవాలని బ్రిటన్ చూస్తుంది. ఇలాంటి ప్రమాదకరవిషయాలను జాగ్రత్తగా కనిపెట్టాలని కొందరు ప్రతినిధులు సూచించారు.

సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు సాయం చేయరాదు

"ఆశియా దేశాలలో ఏదేశాన్ని కాని అణచిపెట్టే విషయంలో సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు ఏ ఆశియాదేశంకూడ సహాయం చేయరాదు. అంతేకాక పెద్ద ఆశియాదేశాలు చిన్న ఆశియాదేశాలకు ఆర్థిక సహాయం చెయ్యాలి. ఆ సహాయం పెత్తనంగా మారదని ఆశిస్తున్నాము.

"ఆశియాలో సామ్రాజ్య ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దేశాలను ముఖ్యంగా ఇండొనీషియా, వీట్నాం ప్రజలను అభినందిస్తున్నాము. ఆశియాలో తటస్థ దేశాల సమితి నొకదానిని స్థాపించాలని ఒక ప్రతినిధి సూచించాడు.

భారత సేనలను ఇండొనీషియాలో ఉపయోగించరు

"ఇండొనీషియా, బర్మాలలో భారత సేనల ఉపయోగాన్ని గూర్చి భారత ప్రతినిధులు వివరించారు. మొన్న మొన్నటి వరకు భారత సేనలు విదేశ పెత్తనంక్రింద ఉన్నారని తాత్కాలికప్రభుత్వానికి అలాంటి దృక్పథం లేదని, ఆశియా స్వతంత్రోద్యమాలపై భారత సేనలను ఉపయోగించమని వారు చెప్పారు. ఇతరదేశాల స్వతంత్ర పోరాటాలకు సాయపడే విషయంలోకూడ యుద్ధ ప్రకటన తప్ప మిగతా ఏదైనా నైతిక సహాయం మాత్రమే కాగలదని, ఇచ్చేసహాయం తగాదాను మరింత రెచ్చగొట్టేదిగా ఉండరాదని భారత ప్రతినిధులు చెప్పారు.

"మిత్రరాజ్య సమితిలో ప్రవేశానికి ఆశియాదేశాలకు చైనాప్రతినిధులు సాయపడతామన్నారు. ఇండొనీషియా రిపబ్లికును గుర్తించాలని ఊహించదమైనది.

మైనారిటీలుస్వతంత్రపోరాటాన్ని బలపర్చాలి

"ఆశియాదేశంలో ఉన్నప్పటికీ స్వదేశ మైనారిటీలు తమదేశ స్వతంత్ర పోరాటాన్ని బలపరచాలని ఏకగ్రీవంగా అంగీకరించాము. ఇతరదేశ మైనారిటీలను ప్రతి ప్రభుత్వమూ న్యాయంగా చూడాలి. స్వదేశ మైనారిటీ సద్భావాన్ని సంపాదించలేని ఏ దేశంకూడ సంపూర్ణ స్వతంత్రంగా భావించవీలుకాదు."

కార్మిక సమస్యల నివేదిక

మధ్యాహ్న సమావేశం కార్మికసమస్యల మీద ఉపసంఘం తయారు చేసిన నివేదికను ఆమోదించింది. అందులో ఇలా వుంది:

"ఆశియా దేశాలలో ప్రధాన వృత్తి సేద్యంగా వుంది. వ్యవసాయ కార్మికులం అభివృద్ధికానిది, పారిశ్రామిక కార్మికుల స్థితిని పెంచడం కుదరదు. వ్యవసాయ కార్మికులలోకూడ ఉద్యమం ప్రారంభమవుతున్నది. తేయాకు కార్మికులను సమీకరించడంకూడ ముఖ్యమే.

కార్మికుల స్థితి బాగుపరచాలి

"సోవియట్ ఆశియాలో తప్ప మిగత దేశాల్లో వ్యవసాయ కూలీలకన్న పారిశ్రామికకార్మికులే సంఘటితులైవున్నారు. చైనా

(మిగతా 4 వ పేజీలో)

సేనను జాతీయం చేసే సమస్య

తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

రేపు భారత సేనను జాతీయం చేసే విషయమై తాత్కాలిక ప్రభుత్వం చర్చిస్తుంది. ఏదో ఒక నిర్ణయం కూడ చేయమన్నదని రూఢిగా తెలుస్తున్నది. ఉపసంఘ నివేదికపైన, సేన బలమెంత ఉండాలనే సమస్యపైన నిర్ణయం తీసుకుంటారు.

సివిల్ సర్వీస్ సంగతి కూడ సమాలోచిస్తారు. బ్రిటిష్ ప్రభుత్వంనుండి నిశ్చితమైన సమాధానం వచ్చిందో లేదో అధికారరీత్యా తెలీడంలేదు. ఈ విషయమై ఇండియా మంత్రితో పటేల్ దీర్ఘ సంభాషణ జరిపాడు.

సివిల్ సర్వీస్ విషయమై ఇండియా మంత్రి స్పష్టమైన సమాధానం పంపినట్లు అధికార వార్తలు తెలుపుతున్నవి.

కామన్సులో ప్రకటన

ఈ విషయమై కామన్సుసభలో ప్రకటన ఏప్రెల్ 17 తర్వాత పార్లమెంటు సమావేశమైనప్పుడు తప్పక జరుగుతుందని లండన్ రాయిటర్ రాజకీయవిలేఖరి తెలుపుతున్నారు. సివిల్ సర్వీస్‌రద్దుకు ఒక గడువుకూడ ప్రకటిస్తారట.

లండనులో భారత మిత్రమండలి

లండన్, ఏప్రియల్ 1

ఇప్పుడు లండనులో ఉన్న 'భారత మిత్రమండలి' ని మరింత బలవంతంచేయడానికి భారత ప్రభుత్వ సుహృద్భావ ప్రతినిధి శ్రీ సుధీర్‌ఘోష్ కృషి-చేస్తున్నారు.

ఇప్పటికి పార్లమెంటు సభ్యుడైన కె. జెల్లికస్‌ను భారత మిత్రమండలి కమిటీలో చేర్చుకున్నారు. ఇంకా మరికొంతమంది కన్సర్వేటివ్ సభ్యులను కూడ చేరమని ఆహ్వానించినట్లు తెలుస్తూఉంది.

లేబరుప్రభుత్వ విధానంపై లేబరుసభ్యుల తిరుగుబాటు

నిర్బంధ సైనికసమీకరణ బిల్లుకు వ్యతిరేకంగా 70 మంది వోటు చేశారు

లండన్, ఏప్రిల్ 2

శాంతి సమయంలో కూడా నిర్బంధ సైనిక సమీకరణ కావాలి అని కామన్సు సభలో లేబరు ప్రభుత్వం తలపెట్టిన బిల్లుపై గతరాత్రి ఓటింగు జరిగింది. కొంతమంది లేబరు సభ్యులు బిల్లును వ్యతిరేకించినా, వోటింగులో తటస్థంగా ఉంటే ఉంటారు — కాని, వ్యతిరేకంగా వోటుచేయరుఅని లేబరు పార్టీ నాయకులూ, మంత్రులూ ఆశించారు.

ప్రభుత్వ బిల్లును నిరాకరించాలి అనే సవరణ వోటుకు వచ్చేసరికి 85 మంది సభ్యులు దానికి అనుకూలంగా వోటుచేశారు. వీరిలో సుమారు 70 మంది లేబరు సభ్యులు. మిగిలినవారు లిబరల్‌పార్టీవారూ, తదితరులూను. 386 మంది సవరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ బిల్లును బలపరుస్తూ వోటుచేశారు. చర్చిల్ ముఠా అంతా ప్రభుత్వ బిల్లును బలపరుస్తూ వోటువేసింది.

70 మంది లేబరు సభ్యులు, తమకు వ్యతిరేకంగా, ఇలా బహిరంగంగా వోటుచేయడం లేబరు ప్రభుత్వానికి దిగ్భ్రమ కలిగించిందని విషయజ్ఞులవలన తెలుస్తూంది.

సోవియటుకు వ్యతిరేకంగా అమెరికాతో ముఠాకడుతూన్న బెవిన్ విదేశాంగ విధానములో ఒక భాగమే ఇప్పటి బిల్లు అనీ, వ్యతిరేకించినవారు ఈ 70 మందిలో చాలా మంది ఉన్నారు. ఇదివరకొకసారి బెవిన్ విదేశాంగ విధానాన్ని లేబరు సభ్యులు తీవ్రంగా విమర్శించారు. కాని, అప్పుడు వోటింగులో నిరసన సూచకంగా తటస్థంగా కూర్చున్నారు. లేబరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేబరు సభ్యులు వోటుచేయడం ఇదే మొదటిసారి.

లేబరు ప్రభుత్వం అనుసరిస్తూన్న విదేశాంగ విధానంపట్ల ప్రజలలో - ముఖ్యంగా లేబరుపార్టీలో పెరుగుతూన్న విముఖతకు నిన్నటి వోటింగు నిదర్శనమని లేబరు మంత్రులకు తెలుసు. నిన్నటి వోటింగు విషయంలో వారి ఆందోళనకు ఇదే కారణం.

స్పెయిన్ కోరుతున్నది ప్రజా ప్రభుత్వాన్ని కాని కొత్తరాజులను కాదు

రిపబ్లిక్ ప్రధాని ప్రకటన

లండన్, ఏప్రిల్ 1

స్పెయిన్ కమ్యూనిస్టుపార్టీ మొదలైన ప్రజాపక్షాలన్నీ కలిసి ప్రవాసంలో ఒక రిపబ్లికన్ ప్రభుత్వాన్నేర్పరిచాయి. ఈ ప్రభుత్వ ప్రధాని లడాల్ప్లేలూనివ్, నిన్నటి ఫ్రాంకో ప్రకటనను ఖండించారు. "ఫ్రాంకో ఒక కపటనాటకం ఆడుతున్నాడు. దానితో ఎవ్వరూ మోసపోరు. స్పెయిన్ ప్రజలు కోరుతున్నది పాతరాజులనూ కాదు. కొత్త రాజులనూకాదు. వారు కోరుతున్నది ప్రజా ప్రభుత్వం. తన ప్రభుత్వం ప్రజాతంత్రంగా మారిపోతున్నట్లు మిత్రరాజ్యసమితిని మోసపుచ్చాలని ఫ్రాంకో అనుకుంటున్నాడు. కాని, తన ప్రభుత్వం ఏ వేషంలోఉన్నా లక్షలకొలది స్పెయిన్ ప్రజల హత్యపై ఆధారపడి ఉన్నదన్న సత్యాన్ని ఫ్రాంకో కప్పిపుచ్చలేడు." అని ఇతనన్నారు.

కోడూరుఫిర్కా రైతులపై పోలీసు దౌర్జన్యాలు

శిస్తులివ్వనన్నారని రైతులపై ఆరోపణ

కోడూరు, మార్చి 30

దివితాలూకా కోడూరు గ్రామంలో రైతులపై పోలీసు దౌర్జన్యాలు సాగుతున్నాయి. ఇప్పటికి 25 గురను అరెస్టుచేశారు. మరి కొందరిని కొట్టివదలిపెట్టారు. వీరిలో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, రైతులుకూడ వున్నారు. అరెస్టయినవారిలో గోగినేని కోటయ్య (60 సం. వయస్సు) 2. నల్లూరి మారయ్య, (50 సం. కాంగ్రెసువాది) మునుమూరి వెంకటసుబ్బయ్య (40 సం. కాంగ్రెసువాది) మునుమూరు వెంకటరత్నం, గోగినేని శేషయ్య, మన్నే బసవపూర్ణయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, మల్లెపెద్ది సీతారామయ్య (కాంగ్రెసు యువకుడు) మల్లంపాటి సూర్యనారాయణ, వెన్నా అంటోడు (కోనేరు రాజగోపాలరావుగారి నౌకరు) నాగళ్ళ మారయ్య (55 సం. నరసింహాపురం రైతు) చల్లపల్లి వెంకటసుబ్బయ్య (60 సం. రైతు) బోమవరపు వెంకట్రామయ్య (40 సం. దింటిమెరక రైతు.) మరొక స్వతంత్రపురం గ్రామానికి బంధువుగా వచ్చిన గుంటూరు జిల్లామోపర్రు కాంగ్రెసువాది, ఈ 15 మందిని వదలివేశారు.

నాగళ్ళ రామకోటయ్య (కోడూరు బోర్డు ప్రెసిడెంటు) తాళ్ళూరి అంజయ్య, చల్లపల్లి శ్రీనివాసరావు, బి. జి. సుబ్బారావు, నందరాజు, గోగినేని సూర్యనారాయణ, హరిపురం ఆహార కమిటీ సభ్యుడు గద్దిపాటి వెంకట సుబ్బారావు, వరుచూరు రామస్వామి, కోట నారాయణస్వామి, మాలెంపాటి సత్యనారాయణ ఈ 9 మందిని ఈ రోజు 1 గంటకు పోలీసు లాకప్‌లో తీసుకుపోయారు.

కోనేరు రాజగోపాలరావు, చల్లపల్లి కోటి సూర్యప్రకాశరావు, కొమ్మారెడ్డి వెంకట సుబ్బయ్య వగైరా కమ్యూనిస్టులకోసమని ఇళ్లిళ్లు 2, 3 తడవలుకూడా సోదాలు చేస్తూ వున్నారు. తోటలు, దొడ్లు గాలిస్తున్నారు. ఎక్కడవున్నదీ చెప్పమని ఏమీతెలియని వారిని బూతులు తిడుతూ కొడుతున్నారు.

మున్సబు పాత పగలు సాధించుతున్నాడు

విన్న సాయంత్రం యస్మాయిల్‌బేగ్ పేటలో మునసబుకు విరోధి అయిన అలా భూషయ్యగారిని భోజనం చేస్తుండగా మునసబు సాయుధ పోలీసులను వెంటబెట్టుకొని యింట్లో జొరబడి దారుణంగా కొట్టించారు. భూషయ్యగారికి తలపైన బలమైనగాయం తగిలింది. తర్వాత అరెస్టుచేసి తీసుకుపోయారు. మొదటినుండి లంచగొండులని పేరుమోసిన గ్రామోద్యోగులు పోలీసు అండ చూసుకొని పైవిధంగా ప్రజలను హింసిస్తున్నారు. మునసబు తాగ్గిత్రాగి, పోలీసులను త్రాగించి బజార్లవెంట బూతులు తిడుతూ ప్రజలను బెదిరిస్తూ తిరుగుతున్నారు.

ఈ దౌర్జన్యాల కన్నిటికి స్థాపకతాసీల్దారు ముఖ్యకారకుడని అంటున్నారు. కోడూరు ఫిర్కాలో కొత్తపంటలు పండలేదు. మరెవరూ ధాన్యం కొనడంలేదు. ఎలాగో అవస్థపడి అనవరి, వీడవరి కిస్తీలు కట్టివేశారు. మార్చి కిస్తీమాత్రం ఒక 15 రోజులు వ్యవధి యిమ్మని తాసీల్దారును అడిగారు.

దీనిపై తాసీల్దారు రైతులను హద్దుమీరి తిట్టడమేకాకుండా, ఇక్కడి రైతులు కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో శిస్తులు నిరాకరణోద్యమం సాగిస్తున్నారని పై అధికారులకు తప్పుడు రిపోర్టు పంపాడు. ఓటంగా ధాన్యం కొనేవారు లేక రైతులు యిబ్బంది పడుతున్నారని పై అధికారులుకూడ ఆలోచించడంలేదు. ఇప్పటికే 2, 3 కిస్తీలు కట్టివేసిన విషయం వారి దృష్టిలో పెట్టుకోలేదు. మున్నడే... దూరదు కట్టివేయు మన్నట్లు, సమన్వయనిరాకరణోద్యమం సాగు తున్నదనే పేరుతో దౌర్జన్య పోలీసు దిగుమతి చేశారు.

ఈ విధ్వంసం కారణంగా రైతులు ఇబ్బందిపడి వలసలు వచ్చిన వస్తువు...

దాదాపు విడుదల తరగని ... కట్టలు కట్టవలసి వస్తోంది. ఇదంతా కాంగ్రెసు ప్రభుత్వం పేరుతో జరుగుతోందని నాయకత్వం ప్రజలకు దూరమౌతుందని చాలమంది కాంగ్రెసువాదులు బాధపడుతున్నారు. ప్రజలను ప్రభుత్వానికి మధ్య స్థానికాధికారులు సృష్టించే అగాధాన్ని నాయకులు గుర్తించలేక పోతున్నారు.

మోపిదేవిలో సోదాలు

కంఠంనేని గోపాలరావుగారి అరెస్టు

మోపిదేవి, మార్చి 30

పెదప్రోలు మకాంచేసిన రిజర్వుపోలీసులు నిన్న తెల్లవారుజామున యర్రంశెట్టి శ్రీశైలంగారి ఇల్లు సోదాచేశారు. ఏమీ దొరకలేదు. చల్లపల్లినుండి స్వగ్రామమైన మోపిదేవి వెళ్ళుతున్న కంఠంనేని గోపాలరావుగారిని పెదప్రోలువద్ద ఏ కారణం చెప్పకుండానే అరెస్టుచేశారు. వారిని ఈరోజు మధ్యాహ్నం అవనిగడ్డకు తీసుకెళ్ళి సబ్‌జైలులో నిర్బంధించారు.

అరెస్టయినవారిని అవమానిస్తున్నారు

పెదప్రోలు చెరువు చల్లపల్లి జమీందారు ఆక్రమించకుండా ప్రతిఘటించినందుకు ఇప్పటికి 22 రు అరెస్టయినట్లు తెలుస్తోంది. అందులో 6 గురు స్త్రీలుకూడ ఉన్నారు. అరెస్టుకు ముందు స్త్రీలపైనకూడ లాఠీచార్జీ చేశారు. వీరందరినీ జమీందారుతొత్తు అరెస్టులకు కారకుడు అయిన మండవ సీతారామయ్య యింటిముందు కూర్చో పెట్టి అవమానించారు. దెబ్బలు తగిలిన వారికి వైద్యసహాయం కాని, భోజన వసతులుగాని ఏర్పాటు చేయలేదు. స్త్రీలు పోలీసులమీద దౌర్జన్యం చేసినట్లు వార్తలు సృష్టిస్తున్నారు. జమీందారుకు అండగా రైతులపై సాగుతున్న ఈ పోలీసు దౌర్జన్యాలవల్ల, ప్రజలలో ప్రభుత్వంపట్ల తీవ్రమైన అసంతృప్తి వ్యాపిస్తోంది. ఎన్నియిబ్బందులు వచ్చినా జమీందారీ దురాక్రమణను సాగనివ్వరాదనే పట్టుదల హెచ్చుగావుంది.

కురిచేడు గ్రామ డీలరుపై అక్రమారోపణ

కురిచేడు, మార్చి 25

కురిచేడు గ్రామ కిరసిన్ రిటైలు డీలరు రావూరి సుబ్బారాయుడు కిరాసిన్ సీసా 1 రూపాయి చొ॥ అమ్ముతున్నాడని 23-3-47 పాకిస్థాన్ పత్రికలో ప్రకటించారు.

కాని ఆ వార్త వట్టి అభూతకల్పన అనీ, స్వార్థపరులు కొందరు యెక్కువ కిరసిన్ అడిగితే డీలరు యివ్వ నిరాకరించినందున యిట్టి అక్రమారోపణను పాకిస్థాన్‌లో ప్రకటించారనీ, ఆప్రకటనను ఖండిస్తూ నాలుగు వందల హిందూ ముస్లిం రైతులు, కూలీలు సంతకాలు చేసి విరాధారమగు ఈవార్తను అధికార్లుగాని, ప్రజలుగాని నమ్మవద్దని తెలియజేయుచున్నారు.

విశ్వనాధపల్లిలో సోదాలు, అరెస్టులు

అవనిగడ్డ, మార్చి 30

దివి తాలూకా కోడూరులో మకాం పెట్టిన రిజర్వుపోలీసు చుట్టుప్రక్కల గ్రామాలమీద దాడిచేస్తూ సోదాలు, అరెస్టులు సాగిస్తున్నారు. 29 వ తేదీ రాత్రి 1 గంటకు విశ్వనాధపల్లి గ్రామంలో సోదాలుచేసి 6 గురిని అరెస్టుచేసి తీసుకుపోయినట్లు తెలుస్తోంది. గురివిందపల్లి ఆనందరావు అనే స్కూలు మాస్టరును అరెస్టు చేయడమే కాకుండా తీవ్రంగా లాఠీలతో కొట్టారు. డిప్యూటీ కలెక్టరుకూడా కోడూరులో మకాంపెట్టి ఈ దాడులు సాగిస్తున్నారు.

దివి గ్రామాల్లో పోలీసుదాడులు కాంగ్రెసు ప్రభుత్వం ఆపుజేయాలి

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి రామినేని పిచ్చయ్యగారి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 2

దివి తాలూకా కోడూరు, దింటిమెరక, స్వతంత్రపురం, నరసింహాపురం, హరిపురం, ఉల్లిపాలెం, విశ్వనాధపల్లి గ్రామాలపై పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు రిజర్వు పోలీసులతో క్రిందటి నెల 28 వ తేదీ అర్థరాత్రివేళ ఇండ్లల్లో జొరబడి కనబడిన వారినల్లా అరెస్టుచేసి భీభత్సము సృష్టించారు. ఇలాంటి అమానుష దాడి చెయ్యడానికి ఆ గ్రామాల్లోని రైతాంగం చేసిన నేరమేమిటో చూద్దాం.

అధిక వర్షాలవల్ల ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు గోడుచుట్టుపై రోకటిపోటువలె ధాన్యానికి ప్రభుత్వం తక్కువ ధర నిర్ణయించడం, అనిర్ణయించిన ధరకైనా ధాన్యాన్ని కొనేదిక్కులేక పోవడంవల్ల మార్చి కిస్తీ కట్టడానికి వాయిదా యివ్వమని ప్రభుత్వానికి పిటిషన్‌లు పంపుకున్నారు. దివితాలూకా రైతుసంఘ కార్యదర్శి 15 రోజులు ముందుగానే డిప్యూటీకలెక్టరుగారి దగ్గరకు రాయబారం కూడ వెళ్లారు. కాని వాయిదావేయకుండా తహసీలుదారుగారు వెళ్లి ఆస్తి జప్తుచేస్తానని బెదిరించి వెళ్ళిపోయారు. తరువాత క్రిందటి నెల 28 వ తేదీన రిజర్వుపోలీసులను పంపి ఈ దౌర్జన్యచర్యలకు గడంగారు. రైతులగోడును వినిపించడానికి బదులు యీవిధమైన దౌర్జన్యచర్యలు కాంగ్రెస్ మంత్రివర్గ హయాములో జరగడం గర్హనీయం. రైతులు కొనుక్కోవలసిన జీవితావసర వస్తువులైన ఉలవలు, ఇనుపపనిముట్లు. తవుడు, ఎరువులు మొదలగువాటి ధరలు ఉవ్వెత్తుగా పెరిగిపోయినాయి. ధాన్యానికేమో అన్యాయమైన ప్రభుత్వంలో నిర్ణయించినధరకన్నాకూడా తగ్గించి బియ్యానికి పెంచి మధ్య దళారీలు అత్యధిక లాభం గుంజడానికే అవకాశం కల్పించింది. ఈధరకైనా కొత్తగా స్థాపించిన కొనుగోలు ఉత్పత్తిదార్ల సంఘాలు కొనకపోవడం, కొన్నప్పటికీ గెడ్డా. పొల్లా ఉన్నదని విరగగోయటంవల్ల రైతులకు బస్తా 1కి (రెండవ రకం) 9-4-0. 9-8-0 మాత్రమే గిట్టుబాటు అవుతోంది. ఈబాధల ఫలితంగా రైతాంగం అట్టుడికినట్లు ఉడికిపోతోంది. ఈ బాధలు నివారించటానికి బదులు పోలీసు బలంతో బీద రైతాంగంమీద విరుచుకుపడటం సిగ్గుచేటు. కాబట్టి వెంటనే అరెస్టుచేసిన రైతులనందరిని ఎట్టి షరతులు లేకుండా విడుదలచేయాలి. ధాన్యానికి పుట్టి వద్ద బస్తా 1కి 11-0-0 చొప్పున కనీసధరగా నిర్ణయించి రైతులవద్ద మిగులు ధాన్యాన్ని సేకరించాలి.

రైతాంగానికి హెచ్చరిక

జిల్లాలోని రైతుసంఘ వర్కర్లు, రైతాంగం యీ తగాయిదా స్వభావాన్ని గుర్తించి గ్రామ గ్రామాన మీటింగులు పెట్టి ధాన్య సేకరణ విధానం ధాన్యం ధరల విషయంలో ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక పంథాను వదలాలని, కోడూరు ఫిర్కాలో అరెస్టుచేసిన రైతులనందరిని ఎట్టి షరతులు లేకుండా విడుదలచేయాలని, తీవ్ర ఆందోళన చేయవలసినదిగా కోరుచున్నాను.

బంజర్లను వేలం వేయరాదు

ఏలూరు, మార్చి 29

ఏలూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి కడ్నాని కాశీ, తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యదర్శి కొండ్రు సుబ్బారావుగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఏలూరు తాలూకాలో దెందులూరు, సోమవరప్పాడు, శీతంపేట గ్రామాలకు కొత్త కాల్వ త్రవ్వబడుతున్నది. ఇదివరకు పంట చెఱ్ఱువుగ వున్న చెర్వులలోని లోతట్టు భూములు సేద్యానుకూలంగా వున్నవి. యీ భూములను ఉచితంగా తమకు ఇప్పించవలసినదిగా ఆయా గ్రామాలలోని వ్యవసాయ కూలీలు, మాజీ సైనికులు చాల కాలంనుండి మహజర్లు పెట్టి ఆందోళన చేస్తున్నారు. తాలూకా, జిల్లా రైతుసంఘాలు, వ్యవసాయ కూలీ సంఘం టూరా వారి కోర్కెను బలపరుస్తూ తీర్మానాలు చేసినవి. కాని పై గ్రామాలలోని భూస్వాములు, ధనవంతులు సదరు భూములను వేలంకు వచ్చునట్లు చేసి వారు కాజేయాలని చూస్తున్నారు. పీటిని పైఅర్జీదారులకు ఇవ్వదలుకుంటే మించిన హరిజనోద్ధరణ వేరొకటిలేదు. కావున కాంగ్రెసుమంత్రులు వీటిని వేలంవేసి ధనవంతులపరంగాచేయక, వ్యవసాయ కూలీలకు, స్థానిక మాజీసైనికులకు వుచితంగా యివ్వగోరుతాము. తాలూకాలోని రైతు-కూలీ సేవకులంతా దీనిగురించి ఆందోళన చేయగోరుచున్నాము.

పెద్దాపురంలో మంచినీటి కరువు

పెద్దాపురం, మార్చి 24

పెద్దాపురం పట్టణప్రజలు వేసవికాలంలో మంచినీటికొరకు 3, 4 మైళ్ళనడచిపోయి తెచ్చుకోవలసి వస్తోంది. దాదాపు 40 సంవత్సరాలనుండి యిదేవిధంగా పట్టణప్రజా అవస్థ పడుతున్నారు.

ఈ సంవత్సరం దగ్గరలోనున్న చెరువులు, బావులు యిప్పటికే ఎండిపోయేయి. పశువులకుకూడా నీరు దొరకడం దుర్లభంగా వుంది.

ఇప్పటికి 20 సంవత్సరాలకు పూర్వమే కొన్నివేలు ఖర్చుచేసి మంచినీరు పథకం పట్టణ సమీపంలో పరిశోధనచేసి కట్టిపెట్టేరు.

ఇది గ్రహించిన మున్సిపల్ జమీందారు యెవ్వరికీ తెలియకుండా అప్పటం కొనేశారు.

దాదాపు 20000 ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని పెద్దాపురం మున్సిపాలిటీ, కాంగ్రెసు ప్రభుత్వం ఆ మంచినీటి బావిని ప్రజల ఉపయోగార్థం వినియోగించాలని బొమ్మన రామచంద్రరావుగారు వ్రాస్తున్నారు.



కమ్యూనిస్టులపై ధ్వజం మద్రాసురాష్ట్రం ఆదర్శమైనదట

కాంగ్రెసు - లీగుల ఐక్యతకై కృషి ప్రమాదమట

తెల్లఉద్యోగి రహస్య సర్క్యులర్

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను జాతీయ ప్రజా ప్రతినిధులు అధికారాలు స్వీకరించడం, వారు కమ్యూనిస్టువ్యతిరేక పోరాటనీతి అవలంబించడం సామ్రాజ్య వాదోద్యోగులకు రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది. కమ్యూనిస్టులు బయటపెట్టడంచేత 'ఆపరేషన్ అసైలం' లాంటి హత్యా కార్యక్రమాలను సర్దార్ పటేలువంటి పెద్దనాయకులు ఉపేక్షించడమే గాకుండా, బయటపెట్టినందుకు శిక్షించేందుకు కూడా అనుమతి వారవేస్తే-ఇహ భయం ఏమిటి?

ఆ అవకాశాన్ని సామ్రాజ్యవాదులు ఎంత దాకచక్యంగా వుపయోగించు కొంటున్నారో ఈ రహస్య సర్క్యులరుచేసి చూడండి.

జనవరి 20 వ తేదీన కేంద్ర ప్రభుత్వపు హోండిపార్టుమెంటు కార్యదర్శి సి. సి, బెంగాల్, బీహార్, యు. పి., పంజాబు రాష్ట్రాలలోని ఓపి సెక్రటరీలకు 'కమ్యూనిస్టు ప్రమాదం ఎదుర్కొనవలసిన అవసరాలు' పద్ధతులు సూచించారు.

వ్రాసినవారు పోర్టరు అనే బి. సి. యస్. ఆఫీసరు. అందుకున్నవారు కూడా బి. సి. యస్. లు తెల్ల ఆఫీసర్లు.

సర్క్యులరు ప్రారంభంలో ఈ తెల్ల ఆఫీసర్లకు మద్రాసు రాష్ట్రం కమ్యూనిస్టులను అణచివేయడానికి ఏర్పాట్లు చేసేసిందనీ (జనవరి 8, 14, 28 తేదీలలో రాష్ట్రం అంతటా కమ్యూనిస్టుపార్టీఆఫీసులపైదాడులు అరెస్టులు జరిగినాయి) దొంబాయి కూడా తయారవుతూందని ఆదర్శంగా చూపించి, మిగిలిన రాష్ట్రాలలో కూడా వెంటనే జాగ్రత్త పడకపోతే ఇంకేముంది. మునిగిపోతుంది — అని హెచ్చరించాడు.

ఎందుకింత భయం?

అయితే అరెస్టులు సాగించాలంటే ఏదో కారణాలు వుండాలి. పోర్టరు చూపవలసిన కారణాలేవిటో తన సర్క్యులరులోనే వివరించాడు:

సామ్రాజ్యవాదులు వర్ణించే పాతపాటే పాడాడు. కమ్యూనిస్టులు కార్మికుల లో అశాంతిని రెచ్చగొడుతున్నారనీ, 'జమీందారీ విధానం రద్దుకావాలనీ' కమ్యూనిస్టులు రైతులలో 'గందరగోళం' రెచ్చగొట్టుతున్నారని, ప్రభుత్వ కార్యాలయాలలో కూడ రహస్య గూఢచర్యం సాగిస్తూ ఉన్నారని అన్నాడు.

కాని ప్రజాప్రతినిధి ప్రభుత్వాలుపోరాయిగాని మనకేం నష్టం? అనే తెలివితక్కువ ఆఫీసరు ఎవడైనా వుంటాడేమోనని పోర్టరు కమ్యూనిస్టుల కార్యక్రమాలవల్ల ప్రమాదం ఎవరికో చెప్పాడు.

"కార్మిక, కర్షకుల హక్కులకోసం పోరాటం సాగించడంతో కమ్యూనిస్టులకు తృప్తిలేదు. సామ్రాజ్యవాదంపై ప్రజాపోరాటము నడిపించడం వారి వుద్దేశం. బ్రిటిష్ ప్రభుత్వంమీద తాత్కాలికోద్రేకంతో బయలుదేరిన ప్రజావుద్యమాలకు సరియైన నాయకత్వం ఇచ్చి, మంచి కట్టుదిట్టంగా నడిపించాలని వారి ప్రయత్నం. అంతర్యుద్ధంతో కాంగ్రెసు లీగులు పరస్పరం వినాశంకాకుండ అందరి స్వాతంత్ర్యం హరించిన శత్రువును ఎదుర్కోవాలని చెప్తున్నారు."

• • •

"కాంగ్రెసు ఎన్నికల మానిఫెస్టోను ఆధారంచేసుకొని కమ్యూనిస్టులు రైతుపోరాటాన్ని నడుపుతున్నారు. జమీందారీ విధానాన్ని రద్దుచేస్తానని కాంగ్రెసు వాగ్దానం చేసింది. కమ్యూనిస్టులావాగ్దానాన్ని ఉపయోగించు కుంటున్నారు."

కాంగ్రెసుయొక్క వాగ్దానాలను నెరవేరిస్తే దెబ్బ ఎక్కడ తగులుతుందో, ఇంతకంటే సామ్రాజ్యవాదులనోట స్పష్టంగా రావడం కష్టం. అవి నెరవేర్చమని కాంగ్రెసు ప్రభుత్వాలమీదతెచ్చేవొత్తిడికి ఫలితంగా ఆ వాగ్దానాలు నెరవేర్చవలసివస్తే మహాప్రమాదం జరిగిపోతుంది. ఎవరికి? ప్రజలకా?

కాదు.

కాంగ్రెసుకా?

అడిచేసిన వాగ్దానాలే ఇవి

సామ్రాజ్యవాదానికా?

అవును. అందుకే పోర్టరుకంత ఆదుర్దా. 1942 ఆగస్టు ఉద్యమంలో 'మేదినీపూర్' జిల్లాలో రక్తం ప్రవహింపచేసి, శాంతి నెలకొల్పింది ఈ సర్క్యులర్ పంపినవాడే.

ఇప్పటికేనా కాంగ్రెస్ ప్రభుత్వాలు కళ్ళు తెరచి, రా ఓంతవరకూ కళ్ళు మూసుకొని కమ్యూనిస్టులపై పల్లెకుమీద బండిలా పడవడం వలన వచ్చిన ఉపయోగం ఎవరికో ఒకమారు చూసుకోవాలి. పోర్టరుకి కనపడ్డ కమ్యూనిస్టు ప్రమాదం ప్రమాదమే కాదు. మన జాతీయోద్యమానికి 'సామ్రాజ్యవాదం' కుట్రల ప్రమాదం వుండవనుగం గుర్తించవలసి వుంటుంది.

కర్నూలుజిల్లాలో తిండికొరత

ఆహారసమస్య పరిష్కారానికి అన్నిపార్టీలు తోడ్పడాలని రైతుసంఘ కార్యదర్శి విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 20

కర్నూలుజిల్లా రైతుసంఘ కార్యదర్శి యం. సుబ్బారెడ్డిగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

రాయలసీమ ప్రజలు ముఖ్యంగా కర్నూలు జిల్లాలో తీవ్రమైన ధాన్యం కరువుకు లోనవుతున్నారు. ఎక్కడా ధాన్యం దొరకుటలేదు. దొరికినా వాటి ధరలు ప్రజల కందుబాటులో లేవు. కొన్నిప్రాంతాల ప్రజలు ధాన్యం పుట్టక ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు.

ఈ జిల్లాలో ప్రధానమయిన ఆహారధాన్యాదుల పంటలు, కొర్ర, సజ్జ, రాగి, జొన్నలు, పప్పుధాన్యాలు. వరి చాల తక్కువ. సకాలంలో వర్షములు లేకపోవుటవలన ముంగారి పంట కొర్ర, అరిక, సజ్జ, రాగి పూర్తిగ దెబ్బతిన్నది. జిల్లా మొత్తంపైన ఈ పంటలు ¼ పంటకూడ లేదు. కొన్ని ప్రాంతాలలో ⅛ పంటకూడ లేదు. వర్షములు లేకపోవుటవలన ఎకరం 1 కి సరాసరి 80 మణుగులు పంట పండవలసిన వేరుశనగ ఈ సంవత్సరం యకరం 1 కి సరాసరి 10 మణుగులుకూడ పండలేదు. ప్రభుత్వ కంట్రోలు ధరతో హెచ్చుమంది బీదరైతులు ఈవచ్చిన కొద్ది పంటనుకూడ మణుగు 1 కి 2-8-0 నుండి 2-18-0 లోపుగా అమ్ముకొని నష్టపడినారు.

ఆహార ధాన్యాదులలో ప్రధానమైన పంట జొన్న. నందికొట్కూరు, నంద్యాల, శిరువెళ్ళ, కోయిలకుంట్ల తాలూకాల్లో దీనిని విశేషంగా పండించుతారు. పత్తికొండ తాలూకాలో తెల్లజొన్న పండిస్తారు. డిసెంబరులో వచ్చిన అత్యధిక వర్షాలద్వారా ఈ పంటకూడ పూర్తిగ దెబ్బతిన్నది. సగటున యకరం 1 కి 4 బస్తాలు (260 పళ్ళు) పండవలసిన పంట సగటున యకరం 1 కి 1 బస్తా (64 పళ్ళు) కంటె మించి పండలేదు. సారవంతమైన భూములుకూడ ఎకరము 1 కి సగటున 2 బస్తాల పంట మించి పండలేదు. పప్పుధాన్యాదులైన కంది, పెసర, మిన్నులు మొదలినవి దిసెంబరు వర్షాలద్వారా, పురుగుపట్టి పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఇకమిగిలేది వరిపంట, ఇది ప్రధానమైన పంటకాదు. కె. సి కెనాలుక్రింద, కంభం చెర్వుక్రింద ఈ పంట మామూలుగానే పండింది. కంభంతాలూకాలో వర్షాధారపు చెర్వులక్రింద మొదటికారు పండనేలేదు. డిసెంబరువర్షాలవల్ల కొంతవరకు అర్థపంట పండింది.

జిల్లా జనాభా దాదాపు 11,44,000. వీరిలో పసిపిల్లలను వదలినా, సంవత్సరము పొడుగునా ప్రజలకందరికి రోజుకు 12 ఔన్సుల గట్టిధాన్యమివ్వాలంటే, ఈజిల్లాకు దాదాపు 17 లక్షలబస్తాలు కావలసివుంటుంది. జిల్లాలో ఈ సంవత్సరము 4,25,000 బస్తాల ధాన్యముకుమించిపండలేదు. రైతుల దగ్గర గతసంవత్సరము నిల్వలుకూడ కలుపుకున్నా జిల్లాలో ఈరోజు 7 లక్షల బస్తాల ధాన్యానికి మించిలేదు. 100 కి 40 మందికి మాత్రమే తిండి వుండన్నమాట. బయటి ప్రాంతాలనుండి దాదాపు 100,000 టన్నుల ధాన్యము సరఫరా అయితేనే మా జిల్లాప్రజలు కరువునుండి కొంతవరకు బయటపడగలుగుతారు.

ప్రజల దుర్భరకష్టాలు

పంటలు పూర్తిగ దెబ్బతినుటవలన 100 కి 80 మంది బీదరైతులు, కూలీలు ధాన్యంకొని తినవలసివచ్చింది. మధ్యతరగతి రైతులదగ్గర నిల్వధాన్యమేమీలేదు. ధనిక రైతులదగ్గర మాత్రమే నిల్వధాన్యమున్నది. ధనికరైతులు, వ్యాపారస్థులు ఆకొద్ది నిల్వధాన్యాన్నీ విపరీతమైన ధరలకు అమ్ముచున్నారు. కర్నూలుతాలూకాలో 'పెద్దపాడు', 'గార్గేయపురం' గ్రామాలు ఈ దొంగ వ్యాపారానికి ఆ ప్రాంతాల్లో కేంద్రాలు. పెద్దపాడులో ఒక పల్లాజొన్నలు (100 పళ్ళు) రు 70 లు అమ్మారు. గార్గేయపురంలో రు 13 2 పళ్ళు జొన్నలు దాకా అమ్మారు. పత్తికొండతాలూకాలో కూలీలు, బీదరైతులు, ధాన్యంనాముకు తెచ్చుకొని తమఅస్తులు తాకట్టుపెట్టుతున్నారు. కంభం, మార్కాపురంతాలూకాల్లో ప్రజలు, కుటుంబాలతో బయటిప్రాంతాలకు వెళ్ళిపోయారు. ఎక్కడా ధాన్యం దొరకదు; దొరికినా వాటిధరలు ప్రజాసామాన్యానికి అందుబాటులో లేవు.

శక్తికిమించిన జీవితావసర వస్తువుల ధరలు

ఒకవైపు ధాన్యం కరువు, మరియొకవైపు ప్రతి కుటుంబానికి కావలసిన వట్టిమిరపకాయ, వేరుశనగనూనె, కొబ్బరినూనె, బెల్లం, చింతపండు మొదలగునవి మార్కెటులో దొరకుటే దుర్లభమయింది. దొరికినా వాటి ధరలు చుక్కలు తాకుచున్నవి. బెల్లం శేరు 1కి 0-8-0, కొబ్బరినూనె శేరు 1కి రు. 1-4-0; మిర్చి శేరు 1కి 0-8-0. ఇవైనా మచ్చుకు మాత్రమే. ఇక రైతులకు కావలసినవ్యవసాయపనిముట్లకొరతఅలాగనే వుంది. రెండునెలలక్రిందవచ్చిన బండిపట్టాలు 30 బండ్లకు ఒకజతపట్టాల ప్రకారంపంచారు. అవి ఇంకా రైతులకుచేరలేదు గుర్రలకోటాలు రోజురోజుకు తగ్గిపోతున్నవి. వేరుశనగ చెక్క కంట్రోలురేటుకు రైతుల కిప్పించే నాధుడులేడు. కాని ఫ్యాక్టరీలనుండి సంచి రు 13 ప్రకారం (కంట్రోలురేటు రు 7-7-0) లారీలపైన గ్రామాలకు తీసుకువెళ్ళి బహిరంగంగా అమ్ముచున్నారు. ప్రజల్లో కంట్రోలు అంటే అసహ్యం యేర్పడింది. 'కంట్రోలు అంటే కరువు' అనే సామెత బయలుదేరింది.

ప్రభుత్వ అసమర్థత

జనవరినెలనుండి పరిస్థితులు విషమించే సూచనలు కనబడినవి. కాని రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా ఉద్యోగస్థులు చూస్తూ కూర్చున్నారు. కరణాల తప్పుడు లెక్కలపై ఆధారపడినారు. లెక్కల ప్రకారం కరువులేదనే ధీమాతో వున్నారు. కరణాల దగ్గరనుండి డిప్యూటీకలెక్టరు దగ్గరవరకు లేవీలెక్కలు తిరుగుచున్నాయేగాని, ధనికరైతుల దగ్గర నిల్వధాన్యాన్ని బయటకు లాగుటకు చేసిందేమీలేదు. అసలు జిల్లా అవసరమెంత, జిల్లాలో ఎంత సేకరించగలుగుతాము, బయటనుండి ఎంత తెప్పించగలుగుతామనే సరియైన అంచనాలు లేనేలేవు. పంటవచ్చి దాదాపు 2 నెలలు కావస్తున్నా వసూలు చేయవలసిన లెవీలో ¼ కూడ పూర్తిచేయలేదు.

బీదలపై దాడి

పరిస్థితులు విషమించేటప్పటికి, క్రింది ఉద్యోగస్థులు బీదరైతాంగము దగ్గర నిర్బంధంగావసూలుచేయుటకు పూనుకుంటున్నారు. ధనికరైతుల దగ్గర లంచాలతో సరిపుచ్చుకుంటున్నారు. పై ఉద్యోగస్థులు యిచ్చిన కోటాలు పూర్తిచేసుకొనుటకు బీదరైతాంగం పైన దౌర్జన్యానికి పూనుకుంటున్నారు. దీనితో అలజడి బయలుదేరింది.

బయటిజిల్లాలనుండి కావలసినంతధాన్యం తెప్పించుటలేదు. ఇప్పటికి హెచ్చుగా బియ్యంమాత్రమే తెప్పిస్తున్నారు. అందులో నిర్బంధ రేషనింగు వుండే కర్నూలు, నంద్యాల పట్టణాలకుపోను, యితర గ్రామ స్టోరులకు ఈ ధాన్యం వెళ్ళేది చాలస్వల్పం.

ఉద్యోగస్థుల దగ్గరకు ప్రజలు రాయబారాలు వెళ్ళితే వారు ప్రజలనే దబాయించుచున్నారు. దొంగ మార్కెట్టులో తెచ్చుకొండి, పర్మిట్లు యిస్తామని తమ చేతగానితనాన్ని వెల్లబుచ్చుచున్నారు. ఏ ధనికుని దగ్గరనైనా ధాన్యం బయటకులాగుటకు వెళ్ళితే "పార్లమెంటరీ సెక్రటరీల దగ్గరనుండి నేరుగా మమ్ములను "బెదరిస్తూ ఉత్తరములు వచ్చుచున్నవి" మమ్ములనేమి చేయమంటారు, 'ఇది ప్రజా ప్రభుత్వముకదా ధాన్యమునుగురించి ప్రజలను ఎగతాళిచేస్తున్నారు.

ఆహారకమిటీ నిరర్థకత

ఆహార ధాన్యాదులు, యితర వస్తువుల సక్రమంగా పంచటానికని ప్రభుత్వము సృష్టించిన ఆహారకమిటీలు పూర్తిగ నిష్ప్రయోజనమయినవి. ఇవి గ్రామాల్లో హెచ్చుగా ధనికరైతుల పెత్తనంక్రిందవున్నవి. వచ్చిన కొద్ది సరుకుల నీటికి, వీరి బంధువులకివ్వేగా ప్రజలకు మిగిలేదేమీలేదు. నందికొట్కూరు తాలూకా వాడాల గ్రామ ఆహారకమిటీ ప్రెసిడెంటువచ్చిన 5 బండిపట్టాల జతలలో తనకే రెండు వుంచుకున్నాడు. మిగతావి ఇతర గ్రామకమిటీ సభ్యులకిచ్చాడు.

కమిటీలయందు ప్రజలకు పూర్తిగ విశ్వాసము పోయింది. కమిటీలలోవుండి సాధ్యమైనంత ప్రజాసేవ చేస్తామనుకున్నవారికి వాటిలో వుండటము రోజురోజుకు కష్టమగుచున్నది. ఉద్యోగస్తులు వీరి మాటలు లెక్కపెట్టుటలేదు. నందికొట్కూరు తాలూకాలో తాలూకా సభ్యులు రాజీనామా యిచ్చేవరకు వచ్చింది.

రైతుల కోర్కెలు

రోజు రోజుకు పరిస్థితులు విషమించుతున్నాయి. ఇంకా 8 నెలలకు కాని పంటలు రావు. పరిస్థితులు విషమించకుండా వుండాలంటే ప్రభుత్వము వెంటనే ఈ క్రింది కోర్కెల నెరవేర్చాలి.

(1) జిల్లాకు కనీసము 25000 టన్నుల ధాన్యం వెంటనే సరఫరా చేయించాలి.

(2) జిల్లాలో ధనిక రైతాంగము దగ్గరి నిల్వ ధాన్యాన్ని పూర్తిగా బయటకు లాగి తక్కువైన ధాన్యం బయటనుంచి తెప్పించాలి.

(3) వసూలు చేసిన ధాన్యం పక్రమంగా ప్రజలకు మనిషికి 16 ఔన్సుల ప్రకారం యివ్వాలి.

(4) బీద రైతాంగముపైన నిర్బంధ లెవీ అమలుజరుపరాదు.

(5) మధ్యతరగతి రైతులకు వారికి కావలసిన జీవితావసర వస్తువులను సప్లయి చేసి వారిదగ్గర నిల్వ ధాన్యాన్ని తీసుకోవాలి.

(6) ఏ గ్రామానికి కావలసిన ధాన్యం అక్కడ పూర్తిగా వుంచి మిగతా ధాన్యమును మాత్రమే బయటకు తీసుకుపోవాలి.

(7) ప్రతి గ్రామంలోను ప్రజలందరికి కావలసిన జీవితావసర వస్తువులు సప్లయి చేయాలి. ఇలా సప్లయి చేసినమీదటనే నిల్వ ధాన్యాన్ని బయటకు తీసుకుపోవాలి.

(8) జిల్లాలోని పారెస్టు బంజర్లను, పంచాయితీ ఫారెస్టు బంజరులను, ఈతతోపు బంజర్లను బీద రైతులకు, కూలీలకు వ్యవసాయానికివ్వాలి. వాటిని సాగుచేయుటకు ప్రతి రైతుకు ఎకరము 1కి రు 100 ప్రకారం వడ్డీ లేకుండా ప్రభుత్వము అప్పుయివ్వాలి. ఈ అప్పును 3 పంటల ప్రకారం 3 సంవత్సరాలలో తీర్చుకొనుటకు వ్యవధి కల్పించాలి.

(9) వంగమేశ్వరము, అహోబలము, వెలుగోడు, మొదలగు మేజరు ప్రాజెక్టులు వివిధ మైనరు, ప్రాజెక్టులు, బావులు, చెర్వుల నిర్మాణానికి ప్రభుత్వము వెంటనే పూనుకోవాలి.

విజ్ఞప్తి

ఈనాడు జిల్లా అంతటా దుర్భరకరువు పరిస్థితులు ఏర్పడుచున్నవి. ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి. నిరాహారాలు బయలు దేరినవి. ప్రభుత్వముచేత పై కోర్కెల ప్రకారం వెంటనే చేయించలేకపోయామంటే ప్రజల కష్టాలు దుర్భరమవుతవి.

జిల్లా రైతుసంఘ పై కోర్కెలను సాధించటానికి తన శక్తికొలదీ పనిచేయుచున్నది. జిల్లా అంతటా పై పరిస్థితులు తెల్పుతూ 5000 కరపత్రాలు పంచినాము. శిరువెళ్ళతాలూకాలో తాలూకారైతుమహాసభ సందర్భంలో 40 గ్రామాల్లోని 8000 ప్రజలకు పై విషయాలు వివరించబడినాయి. 5000 ప్రజలతో తాలూకా రైతుమహాసభ జరపబడి, పై కోర్కెలు బలపరచబడినవి. కంభంతాలూకాలో 30 గ్రామాల్లో 6000 ప్రజల్లో ధాన్యంకొరతమగూర్చి ప్రచారం చేసినాము. 300 ప్రజలతో తాలూకాసప్లయి ఆఫీసరుదగ్గరకు ఆకలియాత్రతీసుకపోయి మెమొరాండం యిచ్చినాము. రాబోయేనెలల్లో ఈ సమస్యపై రైతుసంఘాలు కేంద్రీకరించి పనిచేయబోవుచున్నవి. అన్ని తాలూకాల్లో వేలప్రజలతో ఆహారమహాసభలు జరుపుటకు పూనుకుంటున్నాము. ధనికరైతుల దగ్గరికి, తాలూకా, జిల్లా ఉద్యోగస్థుల దగ్గరికి వందలకొలది ప్రజలతో ఆకలియాత్రలు నడుపుటకు పూనుకుంటున్నాము. రాజకీయ విభేదాలు మరచి, దేశభక్తులందరూ, ప్రజలందరూ పై కార్యక్రమమునకు సంపూర్ణ సహకారం యివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

బెజవాడలో రేషనింగు అసమర్థత

పేలాది ప్రజల యిబ్బందులు

బెజవాడ, ఏప్రియల్ 1

బెజవాడలో కొత్త సంవత్సరానికి కొత్త బియ్యపు రేషన్‌కార్డులు యిస్తున్నారు. ప్రజలు గుంపులుగా రేషనింగు ఆఫీసు చుట్టూ గుమిగూడి వున్నారు. ముఖ్యంగా కార్మికులు పనులు మానుకొని ఆఫీసువద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది. పనులకు నాగాలు పడటం, రేషన్ డిపోవాళ్ళు కార్డులు తిరగగొట్టడంవల్ల బియ్యం ఆరోజుకు దొరకక వస్తుండడం, నాగాలవల్ల రోజుకూలీ నష్టపోవడం జరుగుతూంది. ఈ విధంగా అనేక మంది రెండు మూడు రోజులవరకు తిరిగి చివరకు పని జరగక యిండ్లకు పోవడం గూడా సంభవిస్తోంది.

కొత్త సంవత్సరానికి, రేషనింగు ఆఫీసువారు చెకింగ్‌చేసి కార్డులు యివ్వవలసివుంది. కొన్ని వార్డులలో అలాగే జరిగింది. కాని యీపని ఆలస్యంగా ప్రారంభించడంవల్లనో, లేక ఉద్యోగుల అసమర్థతవల్లనో పట్టణమంతా అలాజరగలేదు. చివరిక్షణాన ఆఫీసులోనే కార్డులు యివ్వడం ప్రారంభించారు. యింతవరకూ కార్డులు యిళ్ళవద్దకేవస్తాయని బియ్యంలేక నానా యిబ్బందులు పడుతున్న ప్రజలు, ఆఫీసువద్దకు వందలాదిగా వచ్చి పడిగాపులుపడుతున్నారు.

ఆఫీసు రిజిష్టరులో ఒక దిక్కూ తెన్నూ లేదు. ఒక కార్డుకోసం వెతకాలంటే, యెక్కడ దొరకుతుందో ఆ వుద్యోగులకే తెలియదు. కొన్ని కార్డులకు మార్చినెల ఆఖరువరకూ బియ్యం ఇస్తూవున్నా ఆఫీసులో రద్దయి వుంటున్నాయి.

తీరా ఇన్ని గండాలు గడచి కార్డు చేత బడితే, ఉద్యోగి యే మాత్రం పొరపాటుగా వేసినా రేషన్ డిపోలో తిరగగొడుతున్నారు.

ఉదాహరణకు 7 వ వార్డు, 7056 నెంబరు కార్డు సి. హెచ్. లక్ష్మయ్య అనే పేరున అడ్రసులో 7/394 అని పాతకార్డులో వుంది. కొత్తకార్డు నెం. 10097 లో 7/395 అని పొరపాటున వ్రాసివుంది. రేషన్ డిపోకు బియ్యానికివెళితే, 7/395 బదులు 7/394 గా మార్పించుకువస్తే బియ్యం వేస్తామని, లేకుంటే వేయమనిచెప్పారు. తర్వాత అతను సవరించుకోడానికి ఆఫీసుకువస్తే, ఆఫీసరుతో మాట్లాడడానికి ఏర్పాటులు లేక అలాగునే పడికాపులు కాస్తున్నారు. ఇలాంటి అనేకమైన గుమాస్తాలపొరపాట్లుఉండుటవేత చాలమంది పైరకమైన యిబ్బందులకు లోనవుతున్నారు.

ఇంతకాలం కార్డులివ్వక నిద్రపోతున్న ఉద్యోగుల అశ్రద్ధవల్ల, రిజిష్టరు సరిగా పెట్టని చేతగానితనంవల్ల వేలాదిమంది బెజవాడ ప్రజలు నానా యిబ్బందులకు లోనవుతున్నారు. రేషనింగు డిపార్టుమెంటు ప్రవర్తన క్షమింపరాని నేరంగా ప్రజలు పరిగణిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ 3 లక్షల నిధికి ఆంధ్ర ప్రజల విరాళాలు

గుంటూరు, మార్చి 28

కామ్రేడ్ సుందరయ్య 3 లక్షల పార్టీ ఫండుకొరకు ఇచ్చిన పిలుపునందుకొని గుంటూరుతాలూకా కమిటీసభ్యులు వుత్సాహంతో 17 వేలు వసూలుచేసి యివ్వడానికి పూనుకున్నారు. ఇదివరకు ప్రజాశక్తిలో ప్రకటించిన మొత్తంగాక యీరోజుకు ఆఫీసుకు చేరిన మొత్తం.

పొన్నెకల్లు 700, కంతేరు 60, శేకూరు 126, తలపాడు 60, ఉద్దవల్లి. 15/-

ఈ మొత్తంగాక మరి 1028 రూపాయలు వాగ్దానాలు వచ్చాయి.

రేపల్లె తాలూకా

రేపల్లె తాలూకాలో వసూలుచేసిన మొత్తం రు 1047-0-0లు. ఇదిగాక యింకా ఆరువేల వరకు వాగ్దానాలున్నాయి.

గుడివాడ తాలూకా

గుడివాడ తాలూకాలో నేటికి వసూలయిన మొత్తం రు 920-8-0 లు. గుడివాడ తాలూకాలో పార్టీ నిధి వసూళ్ళు యిప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయనీ, త్వరలో తాలూకా తీసుకున్న కోటాను పూర్తిచేసి పంపించగలమని తాలూకా కమిటీ వ్రాస్తున్నారు.

నందిగామ తాలూకా

కొణతమాత్మకూరు	82 14 0
వీరులపాడు	10 4 0
గుమ్మడిదుర్రు	16 0 0
కమ్మవారిపాలెం	50 0 0
మొత్తం	219 2 0

అనంతపురం తాలూకా

పూలకుంట గ్రామం	60 0 0

కర్నూలు జిల్లా

నందికోట్కూరు తాలూకా

వెలుగోడు	120 0 0
దీవనోలు	44 0 0
మిడుతూరు	10 0 0
నందికోట్కూరు	30 0 0
మూర్వకొండ	25 0 0
వీరాపురం	25 0 0
ప్రాతకోట	118 0 0
	372 0 0

పత్తికొండ తాలూకా

నంతెకూరు	83 0 0
తైరవాడి	135 0 0
గోనెగండ్ల	30 0 0
పత్తికొండ	136 0 0
	387 0 0

కంభంతాలూకా

	308 0 0
నంద్యాల	45 0 0
కర్నూలు టౌను	6 0 0

విజయనగరం

విజయనగరం	55 0 0

శేషాద్రిపురం

వేములపల్లి కృష్ణమూర్తి, కస్తూరిగార్ల వివాహ సందర్భంలో 35 0 0

కొమ్మిన వెంకటేశ్వరరావుగారి వివాహ సందర్భంలో 15 0 0

కాటూరు

నాగళ్ళ వెంకట్రామయ్య, రాజేశ్వరిగార్ల వివాహ సందర్భంలో 10 0 0

అమలాపురంతాలూకా యువజన మహాసభ

అమలాపురం, మార్చి 28

అమలాపురంతాలూకా ద్వితీయ యువజన మహాసభ చెయ్యేరు గున్నేపల్లిలో, మార్చి 23 న జరిగింది. వివిధ గ్రామాలనుండి 70 మంది యువకులు ప్రతినిధులుగాను, ప్రేక్షకులుగాను హాజరయ్యారు. వందూరి సుబ్బారావుగారు అధ్యక్షతవహించారు. వీరఘంట గంగాధరరావుగారు మహాసభను ప్రారంభించారు. ఆటలపోటీల్లో అనేక గ్రామాలనుండి వచ్చిన యువకులు పాల్గొన్నారు.

ప్రకాశంగారి వస్త్రవిధానాన్ని రద్దు చేయాలనీ, "ముందడుగు" నాటక ప్రదర్శనం, వాలంటీర్‌కోర్, వయోజన విద్యాప్రచారములపై అద్వైతుర్ల ప్రభుత్వం పెట్టిన ఆంక్షను వెంటనే తొలగించవలసిందిగాను - అమలాపురంలో వెంటనే కాలేజీని నిర్మించవలసిందిగాను - వయోజన ఓటింగు అమలు జరుపవలసిందిగాను - ప్రజారక్షణచట్టం వెంటనే రద్దుచేసి, నాయకులందర్నీ వెంటనే విడుదల చేయవలసిందని కోరుతూ తీర్మానించబడింది. తెలంగాణా, వీక్-నామ్ స్వాతంత్ర్య పోరాటాలను బలపరుస్తూహూ, తీర్మానించబడింది.

రాత్రి జరిగిన బహిరంగసభలో 15 వందల మంది ప్రజలు హాజరైనారు.

సామ్రాజ్యవాదులకు సంస్థానాధీశుల మద్దతు

ప్రజలనువీడి రాజీచేసుకొనే కాంగ్రెస్ నాయకులకిది హెచ్చరిక

బొంబాయి, ఏప్రెల్ 2

నరేంద్రమండలి స్థాయిసంఘం సమావేశమయింది. ఎన్నటి తోపాటు సవాలు ప్రసంగంలోనే వీరెలా విచ్ఛిన్నచర్యలకు పూనుకున్నారో ప్రకటితమైంది. స్వతంత్రాన్ని అటంకపరచే సామ్రాజ్యవాద దాసులైన ఈ నరేంద్రుల దుశ్చర్యలు ఈ క్రింది తీర్మానంలో మరింత స్పష్టపడుతున్నవి.

"నరేంద్రమండలి జనవరి 29 వ తేదీన ఆమోదించిన తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తున్నాము. రాజ్యాంగసభకు ప్రతినిధులను ఎన్నుకునే విషయమై రాయబారకమిటీలు చేసుకున్నరాజీని ఆమోదిస్తున్నాము.

బ్రిటీష్ ప్రణాళికను దాటరాదట

"బ్రిటిష్ ప్రణాళికను అచ్చితంగా అనుసరించాలి. దాని ప్రకారం ఇష్టమున్న సంస్థానాలే రాజ్యాంగ సభలో చేరవచ్చునని, అదికూడా యూనియన్ చట్టాన్ని చర్చించేటప్పుడు మాత్రమే చేరాలని ఆ ప్రణాళికలో ఉన్నది. కాని అందుకొక షరతున్నది. నరేంద్రమండలి ప్రకటించిన ప్రధానహక్కుల విషయమై సమాధాన మేర్పడాలి.

"బ్రిటిష్ ప్రకటనలో సార్వభౌమాధికారాలు బ్రిటిష్‌అధికారంతోపాటురద్దవుతాయన్నారు. సంస్థానాలు స్వతంత్ర రాజ్యాలుగా స్వేచ్ఛగా తావి రాయబారాలను నడుపుతాయి."

ఇందుతోపాటు సంస్థాన ఆంతరంగిక విషయాలలో "స్థానిక పరిస్థితుల"ను బట్టి త్వరగా పనిచేయాలనీ, తమ విరంకుశపాలనకు ఆకర్షణీయమైన రేవడ్లు ఈ తీర్మానంలో చేర్చారు.

ఈ క్రింది అంశాలపై రాజ్యాంగసభతో రాయబారాలు నడపాలని భోపాలునవాబుకు అధికారమిస్తూ తీర్మానించారు.

"1. సార్వభౌమాధికారాలు రద్దు కావడంవల్ల ఏర్పడే సమస్యలపై బ్రిటీషువారితో సంభాషించాలి. 2. సంస్థానాలు చేసుకోవలసిన సంధులను గూర్చి తాత్కాలిక ప్రభుత్వంతోను, బ్రిటిష్ అధికారులతోను సంప్రతించాలి."

కాని సంప్రతింపులకు ఈ షరతులుండాలని తీర్మానంలో ఉంది.

"(1) సంప్రతింపులు 1947 జనవరి 29 తేదీ నరేంద్రమండలి చేసిన తీర్మానం, తర్వాత సంస్థాన రాజ్యాంగ సలహా సంఘ తీర్మానాలను అనుసరించే జరగాలి. (2) అందులోను ఈ రాయబారాలలో చేసుకున్న నిర్ణయాలను వ్యక్తిగతంగా ఆయా సంస్థానాలు అంగీకరించాలి.

"అధికారం మార్పుకు ముందు ప్రత్యేక సంస్థానాల విషయమై తృప్తికరమైన పరిష్కారం కుదుర్చుకొనేందుకు వైస్రాయికి నరేంద్రమండలి అధ్యక్షుడు వ్రాయాలని కోరుతున్నాము."

ఈ తీర్మానంలో స్పష్టంగా ఒక సంగతి కొట్టవచ్చినట్లున్నది. ప్రజలతో ఏమాత్రం సంబంధంలేకుండా, తామే సర్వస్వతంత్రులమని, తమ ఇష్టంవచ్చిన షరతులకు ఒప్పుకుంటేనే రాజ్యాంగసభలో చేరుతామని ఈ నిరంకుశ ప్రభువులు చెబుతున్నారు.

భారతదేశ స్వతంత్రానికి సామ్రాజ్యవాదులలాగే వీరూ గర్భశత్రువులు. వీరితో చెలిమి చేసుకుని కాంగ్రెస్ నాయకులు లొంగిపోవడం మూలంగానే వీరింకా తమ అధికారాలను దుద్దుతున్నారు.

సంస్థానాలను రద్దుచేసి, అక్కడి ప్రజల నిర్ణయం ప్రకారం ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలి. అప్పుడే ప్రయుక్తమైనప్పుడే స్వతంత్రమనే మాటకు అర్థముంటుంది. అలాంటి సామ్రాజ్యవాద దాసులతో రాజీ చేసుకోవడం భారత ప్రజాకోటి గొంతు కోయడమే అవుతుంది.

భారత స్వతంత్రంతో నూతన యుగారంభం

డి. యన్. ప్రిట్ అభిభాషణ

లండన్, ఏప్రియల్ 1

బ్రిటన్‌లోను, యూరప్‌లోను ఉన్న, భారత విద్యార్థుల 11వ మహాసభ లండన్‌లో జరిగింది. రెండువేల విద్యార్థుల తరపున 200 మంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు.

పార్లమెంటులో స్వతంత్ర లేబరు సభ్యుడైన డి. యన్. ప్రిట్ మహాసభను ప్రారంభించుచూ యిలా ఉపన్యసించాడు:

"సామ్రాజ్యవాదం యొక్క కుట్రలన్నీ నాకు చాలకాలంనుండి తెలుసు. ప్రపంచంలో ప్రజలంతా సమానమే. స్వాతంత్ర్యం అనుభవించడానికి, అభివృద్ధి చెందడానికి అందరికీ హక్కుంది. స్వాతంత్ర్యం భారత ప్రజలకే గాక ప్రపంచ ప్రజలందరి జన్మహక్కు. ఇప్పటివరకు సామ్రాజ్య తత్వం మానవ సమాజంలో సగభాగంమీద పెత్తనంచేసి దోపిడి చేసింది, అనేకమంది చావుకు కారణభూతమయింది.

కాని ప్రపంచం మేల్కొంటోంది. 20 కోట్ల సోవియట్ ప్రజలు ఈ దోపిడీ విధానమ్నుండి విముక్తిపొందారు. భారతదేశంకూడ ఈ దాస్య దాస్యంనుండి స్వాతంత్ర్యం పొందే కాలం ఆసన్నమైంది. భారత స్వాతంత్ర్యంతో ప్రపంచంలో శాంతి, స్వాతంత్రములతో కూడిన నూతనయుగం ప్రారంభమౌతుంది."

మహాసభలో విద్యార్థులు మూడు రోజులపాటు సమగ్ర చర్చలు జరిపి రాబోయే సంవత్సరానికి విద్యార్థులు అనుసరించదానికి ఒక పంథా నిర్ణయించారు.

బ్రిటన్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు రఫీక్ జకారియా బ్రిటన్‌లో భారతవిద్యార్థులు అధికారులక్రింద సాంఘిక దురవస్థలకు గురి అవుతున్నారనియూ, ఇండియానుండి ఒక రాయబారవర్గంవచ్చి భారత విద్యార్థుల స్థితిగతులను తెలుసుకోవలసిన అవశ్యకత ఉందనీ తెలియజేశారు.

(1 వ పేజీ తరువాయి)

వగైరా కొన్నిచోట్ల మాత్రమే పారిశ్రామిక కార్మికుల స్థితి కొంత బాగుపడింది. అయినప్పటికీ కార్మికుల ఆర్థిక స్థితి చాల దుస్థితిలో వుంది. ఈ విషయమై త్వరగా అభివృద్ధి చేయాలి.

చట్టాలతో సమ్మెలు పోవు

"కేవలం చట్టాలతో సమ్మెలు తొలగించ వీలులేదని అనుభవం తెలుపుతున్నది. సమ్మెల హక్కులు కొన్ని నియమాలు పెట్టడంకూడ సాధ్యమవుతుందా అనేది అనుమానమే. అలా చేయాలంటే లాకౌట్లను అరికట్టాలి. పని షరతులలో మార్పులు రావాలి.

"కార్మికులను పరిశ్రమల, ప్రజల పాలనా వ్యవహారంలో చేర్చుకోవడంద్వారా కార్మిక సమస్యలు చక్కగా పరిష్కారం కాగలవని భావిస్తున్నాము. సంయుక్త యాజమాన్యం సమ్మె సమస్యను సులువుగా పరిష్కరించగలదు. అటువంటి దేశములలో విపరీతంగా కార్మికోద్యమం నిర్మూలించబడింది.

"ఈ క్రింది ప్రాథమిక హక్కుల ప్రణాళికను సిఫారసు చేస్తున్నాము. ఆహార, గృహ సౌకర్యాలకు కనీస స్థాయిని నిర్ణయించాలి; కార్మికుల రాజకీయ హక్కులు నిశాలపరచాలి; ప్రపంచ కార్మిక మహాసభతో సహకరించాలి; ట్రేడ్‌యూనియన్ ఆఫీసర్లకు శిక్షణ సంస్థలు ఏర్పరచాలి. కార్మికుల సౌకర్యాలను పెంచే చట్టం చెయ్యాలి."

గ్రీసురాజు మరణం

ఏథెన్సు, ఏప్రియల్ 1

గ్రీసురాజు రెండవజార్జి ఈ వేళ సాయంత్రం గుండె జబ్బువల్ల చనిపోయాడు.

ఆతని తమ్ముడు పాల్ కొత్తరాజయాడు. పాల్ వయసు 46 ఏళ్ళు.

టర్కీ సామ్రాజ్యాధిపత్యంనుండి గ్రీసు విముక్తి పొందినప్పటినుండీ బ్రిటిష్ జర్మన్ రాజవంశాలకు చెందినవారే గ్రీసు రాజులుగా వుంటూ వస్తున్నారు. ఈ రాజులను బ్రిటిష్ ప్రభుత్వమే నియమించుతూంది. 1829 లో బ్రిటిష్, ఫ్రెంచి, రష్యన్ ప్రభుత్వాలు కలిసి జర్మన్ రాకుమారుడయిన ఆటోను గ్రీసు రాజుగా నియమించాయి. 1912 లో మొదటి జార్జిని బ్రిటిష్ ప్రభుత్వం రాజుగా పంపింది.

చనిపోయిన రెండవజార్జి 1922 లో రాజయాడు. 1923 లో ఫాసిస్టు జనరల్ మెటక్సాస్ నియంతృత్వాన్ని స్థాపించడానికి కుట్ర పన్నాడు. జార్జిరాజు ఆ కుట్రలను బలపరిచాడు. ఆ కుట్రలు భగ్నమయాయి. 1924 లో గ్రీకు ప్రజలు మూడింట రెండు వంతుల మెజారిటీ వోటుతో జార్జిరాజును దేశంనుండి తరిమికొట్టారు. ఆ తరువాత రిపబ్లిక్ ప్రభుత్వ మేర్పడింది.

1935 లో మెటక్సాస్, కాండిలిస్‌కలిసి ఫాసిస్టు కుట్రపన్ని రిపబ్లిక్ ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఫాసిస్టు నియంతృత్వాన్ని స్థాపించారు. జార్జిరాజు తిరిగిరావడం గురించి ప్రజాభిప్రాయమంటూ బూటకపు ఎన్నికలు జరిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దీనిలో ప్రముఖపాత్ర నిర్వహించారు. ఆ ఎన్నికల ఫలితంగా జార్జి తిరిగి వచ్చాడు. వచ్చి నరహంతకుడయిన ఫాసిస్టు మెటక్సాస్‌కు సర్వాధికారాలుఅప్పగించాడు.

గత యుద్ధంలో, గ్రీసును నాజీలు ఆక్రమించుకున్నప్పుడు (1941 లో) జార్జి పారిపోయాడు. గ్రీకు ప్రజలు, ప్రతిఘటన పోరాటము సాగించి, స్వాతంత్ర్యం సంపాదించారు. కాని, యుద్ధానంతరం బ్రిటన్ గ్రీసుపై బాహాటంగా దండయాత్ర సాగించింది. రాచరికవాద ఫాసిస్టువర్గాలకు పట్టంకట్టారు. గత సెప్టెంబరులో మళ్ళా బూటకపు ఎన్నికలు జరిపి, జార్జిరాజును తిరిగి సింహాసనం ఎక్కించారు.

ఈవిధంగా గ్రీసులో తెరవెనుకనుండి అధికారం చెలాయిస్తున్నది మొదటినుండీ బ్రిటిషు సామ్రాజ్యవాదులే. ఇప్పుడు అమెరికా సర్వాధికారం హస్తగతం చేసుకోబోతూంది. అందువల్లనే కొత్త రాజు రావడంవల్ల పరిస్థితుల్లో మార్పు వుండదని బ్రిటిష్ ప్రభుత్వం ఈవేళ ప్రకటించింది.

ఫ్రెంచి పాలనపై మడగాస్కర్ తిరుగుబాటు

అంటననారివో, ఏప్రియల్ 1

ఆఫ్రికాకు తూర్పునవున్న పెద్దదీవి మడగాస్కర్ ఫ్రెంచి వలసదేశం. ఫ్రెంచి సామ్రాజ్యవాద పరిపాలనమండి విముక్తి పొందడంకోసం మడగాస్కర్ ప్రజలు రెండు రోజులక్రిందట తిరుగుబాటు ప్రారంభించారు. రాజధాని అంటననారివోకు ఉత్తరాన, దక్షిణాన కీలక ప్రదేశాల్లో ఫ్రెంచి సేనలపై దెబ్బతీశారు. మడగాస్కర్ దక్షిణ కొసనున్న డాఫిన్ దుర్గంలోకూడా తిరుగుబాటు ఉద్యమం వ్యాపించింది. దగోవారెజ్ అనేచోట ఫ్రెంచి ఆయుధాగారాన్ని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు.

ఫ్రెంచి సామ్రాజ్యవాద మిలిటరీ అధికారులు తిరుగుబాటు సణచడానికి సేనలనే కాకుండా, యుద్ధవిమానాలనుకూడా విరివిగా ఉపయోగిస్తున్నారు. కొట్టలోఅల్లో పూర్తిగా అణచేస్తామని బీరం దున్నుతున్నారు. డాఫిన్ దుర్గంలో అనుమానించినవారినందరినీ అరెస్టుచేశారు.

ఇండోచైనా దురాక్రమణను ప్రోత్సహించిన ఫ్రెంచి వలసమంత్రి మౌటెడ్, మడగాస్కర్‌లోని ఫ్రెంచి అధికారులకు తననాయకులు సహకారాలను అందజేశారు.

బర్మా రాజ్యాంగసభ ఎన్నికలు

రంగూన్, ఏప్రియల్ 1

బర్మాలో రాజ్యాంగ నిర్ణయసభకు ఎన్నికలలో ఇప్పటికే జనరల్ అంగ్ సాన్ అండ్ ఫాసిస్టు ఫ్రీడమ్ లీగుకు జనరల్ సీట్లలో దరిదాపు సగం 88 స్థానాలు పోటీ లేకుండా వచ్చినట్లు తెలుస్తూ ఉంది.

పోలీసులదాడి నిరసిస్తూ 1000 మంది ప్రజల ప్రదర్శనం

చిలకలూరిపేట సమ్మె సాగుతూనేవుంది

(మా విలేఖరి)

నర్సారావుపేట, ఏప్రియల్ 2

చిలకలూరిపేట టుబాకో కార్మికులసమ్మె పోలీసు దౌర్జన్యాలకు చెక్కు చెదరకుండా సాగుతూనేవుంది. సమ్మె నాయకులకు ఎదురయినప్పుడు పోలీసు ఆఫీసర్లు బెదిరిస్తూ తిరుగుతున్నారు. నిన్నటిదినం 30 మంది రిజర్వు, ఇద్దరు సబిన్‌స్పెక్టర్లు కామ్రేడ్ సుబ్రహ్మణ్యం కొరకై వేలూరు గ్రామంపై దాడిచేసి సోదాలు జరిపారు. పోలీసులు సోదాలు చేస్తుండగా వేయిమంది ప్రజలు పెద్ద ప్రదర్శనం జరిపి, పోలీసు చర్యలను నిరసించారు.

సుబేదార్ ప్రవేశపెట్టిన ప్రధాన సవరణలు రెంటినీ ఆర్థిక మంత్రి అంగీకరించారు. పెట్టుబడిలో నూరింట 6 భాగాలకు, లేక లక్ష రూపాయలకు (ఏది ఎక్కువైతేదానికి) పైన పన్ను వర్తించదు అని ఒక సవరణ. రెండో సవరణ పన్నుపరిమితి నూరింట 16⅔ వంతులు మాత్రమే వుండాలని కోరుతూంది. ఈ సవరణలతో బిల్లు ఆమోదించారు. సమిష్టి హిందూ కుటుంబపు ఆస్తులపై బిల్లు వెళ్ళగూడదనే సవరణ, ధర్మాదాయాలకు వర్తించకూడదనే సవరణ వోడిపోయినాయి.

లేబర్ యూనియన్‌కు నష్టపరిహారమివ్వరు

అసెంబ్లీలో సుబ్బరాయన్ సమాధానం

మద్రాసు, మార్చి 31

కామ్రేడ్ ఆనంద నంబియార్ పంపిన ప్రశ్నలకు సమాధానమిస్తూ డాక్టరు సుబ్బరాయన్ డిసెంబరు 17 తర్వాత మధురలో జరిగిన దౌర్జన్యాలపై విచారణ చేయడం సందర్భంలో దిండిగల్ మద్రాస్ మధురలలో పార్టీఆఫీసులమీద, ట్రేడ్‌యూనియన్ ఆఫీసులమీద దాడులు, సోదాలు చేశారని చెప్పాడు. ప్రత్యేక నేరాలకొరకై అరెస్టులు చేశారు అన్నాడు. మద్రాసులోని ఎస్. ఐ. రైల్వే లేబరుయూనియన్ ఆఫీసుమీద దాడి జరగడానికి కారణం అక్కడివారికి కుట్రలో సంబంధంవున్న సంగతి తెలుసుకోవడానికేనట. మధుర బ్రాంచి యూనియన్ (ఎస్. ఐ. ఆర్.) అధ్యక్షుడుని మరొక ప్రముఖ సభ్యుడు అండీ అనేవారిని కుట్రకేసులో ముద్దాయిలుగా పట్టుకొన్నారని చెప్పారు. పోలీసులు బీరువా తలుపులు పగులకొట్టడానికి బైనెట్లుఉపయోగించలేదట. చాలా కాగితాలు పట్టుకెళ్ళారు. కాని లేబరు యూనియనుకు పోలీసులు కలిగించిన నష్టానికి పరిహారం ఇవ్వ పనిలేదని, విచారణ జరపడం తమ వుద్దేశం కాదని చెప్పారు.

తంజావూరు రైతుల మెమొరాండం

తంజావూరు జిల్లాలో రైతుల యిబ్బందులను గురించి తమిళనాడు కిసాన్ సభ కార్యదర్శి జనవరి 8 న ఇచ్చిన మెమొరాండమును అసెంబ్లీ ముందు పెట్టాలని కామ్రేడ్ నంబియార్ ప్రశ్న పంపించారు. (దీనిలో మిరాశీదార్ల దారులన్నీ వివరంగా తెలుపుతూ ప్రభుత్వ రక్షణ యివ్వాలన్నారు. దానికి బదులు ప్రభుత్వం జనవరి 28 న ప్రజారక్షణ ఆర్డినెన్సు నుపయోగించింది.) అవిధంగా అసెంబ్లీముందు పెట్టడానికి అవసరంలేదనీ, అక్కడ అమలుజరపబడుతూన్న సెక్షను 144 ను రద్దుచేయడానికి ప్రభుత్వం అంగీకరించదని చెప్పారు.

హరిజన దేవాలయ ప్రవేశాధికారం బిల్లు

హరిజనులకు దేవాలయ ప్రవేశాధికారం ఇస్తూ నేడు మద్రాసు అసెంబ్లీలో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించబడి శాసనం చేయబడింది. డిసిని కౌన్సిల్ (పై శాసనసభ) కూడా ఆమోదించినాక ప్రభుత్వం ఒక తేదీ ప్రకటించును. అనాటినుండీ దానిని అమలు జరుపుతారు.

వ్యాపారలాభాల బిల్లు చట్టం అయింది

కేంద్రశాసనసభ చర్చ

ఢిల్లీ, ఏప్రిల్ 1

నేడు కేంద్ర అసెంబ్లీలో వ్యాపారలాభాల బిల్లు అంగీకరించబడింది. శ్రీ కుమర మమా

ఇండోచైనాకు కొత్త హైకమీషనరు రాక

తిరిగి సంప్రతింపుల వదంతి

సైగాన్, ఏప్రిల్ 1

ఇండోచైనాకు కొత్త హైకమీషనరుగా నియమించబడిన ఎమిలి బోలార్డ్ సైగాన్ చేరుకున్నారు.

వెనుక అన్నాం రాజుగా వుండి, ప్రజలకు తన అధికారం అప్పగించేస్తున్నానంటూ సింహాసనాన్ని పరిత్యజించిన బోదాయ్‌ని తిరిగి గద్దె ఎక్కించాలని కొంతమంది ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రయత్నించారు. కాని, అతనందుకు పూర్తిగా నిరాకరించారు. ప్రజానాయకుడయిన డాక్టర్ హో-చి-మిన్ తన కేసనిచెబితే అసని చెప్తాడన్నాడు.

డాక్టర్ హో-చి-మిన్ ఫ్రెంచి ప్రభుత్వంతో తిరిగి రాయబారాలకు ఇతనిద్వారా ప్రయత్నించ వచ్చునని కొందరనుకుంటున్నారు.

ఆకలిమంటను అమెరికా స్వార్థానికి ఉపయోగిస్తుంది

యుగోస్లావియా ఖండన

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 1

"యుగోస్లావియాకు మిత్రరాజ్య పునర్నిర్మాణ సంఘంద్వారా ఆహారపదార్థాలు అందకుండా చేయాలని అమెరికా ప్రయత్నిస్తూంది. ఆ విధంగా ఆకలిమంటతో మాడ్చి యుగోస్లావియాను తమ పెత్తనంకిందికి తెచ్చుకోగలమని అమెరికాసామ్రాజ్యవాదులు కలలుగంటున్నారు.

"కాని యుగోస్లావియా ప్రజలు, ఇంత నీచానికి ఒడిగట్టుతూన్నవారిని అసహ్యించుకుంటున్నారు. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని, వారికుట్రలను భగ్నంచేయగలరు", అని యుగోస్లావియా విదేశ వర్తకశాఖ మంత్రి ఈవేళ ప్రకటించారు.

ఉత్తర హోనాన్‌లో చైనా కమ్యూనిస్టుల ఎదురుదాడి

షాంఘై, ఏప్రిల్ 1

ఉత్తర హోనాన్ రాష్ట్రంలో కొమింటాంగు ముఖ్యకేంద్రాల్లో ఒకటయిన సిన్‌సియాంగుపై 1,20,000 కమ్యూనిస్టు సేన దాడి ప్రారంభించింది. జనరల్ లియు-పో-చెంగ్ ఈ దండయాత్రను నడుపుతున్నాడు.

చైనాలో చాల ప్రధానమైన రైలుమార్గం పీపింగ్-హాంకో రైల్వే దీనిపై అనేక ప్రదేశాల్లో కమ్యూనిస్టుసేనలు దాడులు ప్రారంభించాయి. ఫలితంగా ఆ రైల్వేపై రాత్రిపూట రైళ్ళు రాకపోకలను పూర్తిగా ఆపివేశారు.

Edited, Printed & published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE